

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


శ్రీలంక వైట్‌బాల్ కెప్టెన్‌గా మెండిస్




సంపుటి : 14 సంచిక : 146 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 26-05-2026 పేజీలు :12 వెల :03/-


# ఏపీ తీరానికి కొత్త రూపు

- సమగ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు విజన్ ప్లాన్ ఏపీ తీరప్రాంత అభివృద్ధికి విజన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశం.
- కోస్తా తీరాన్ని ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా మార్చాలని సూచన. తీరప్రాంత కోతను అరికట్టేందుకు సహజ రక్షణ కవచం ఏర్పాటు.
- ఆక్వాకల్చర్‌లో వాల్యూ అడిషన్, వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టాలని నిర్దేశం.
- బ్లూ ఎకానమీ, రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగంపై అధ్యయనం చేయాలని స్పష్టం.
- 'విజన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి, ఆర్థిక కార్యకలాపాలకు కీలక కేంద్రంగా మార్చేందుకు ఒక 'విజన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని సముద్ర సంపదను అందిపుచ్చుకుంటూనే, తీర ప్రాంతాన్ని పర్యావరణ హితంగా తీర్చిదిద్దాలని ఆయన స్పష్టం చేశారు. రొయ్యలు, చేపల సాగు, ఎగుమతుల్లో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని గుర్తుచేశారు. రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తుందని నిర్దేశించారు.

## చిప్ నుంచి షిప్ వరకు

- అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మారుస్తామని సీఎం చంద్రబాబు వెల్లడి .
- అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం.'ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026'
- చిప్ నుంచి షిప్ వరకు తయారీపై దృష్టి సారించామని స్పష్టం. టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం.



# ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ ప్రారంభం



విజయవాడలోని 'వన్ ఫ్యామిలీ – వన్ ఆంత్రప్రెన్యూర్ ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026' కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తున్న అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 38 ఎంఎస్‌ఎంఈ పార్కులకు వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేశారు. మెటా, అమెజాన్, జోహో తదితర ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఏపీలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# హైబ్రిడ్ విధానంలో టీడీపీ మహానాడు

## గిన్నిస్ రికార్డు ఖాయం: పల్లా

- ఈసారి హైబ్రిడ్ విధానంలో టీడీపీ మహానాడు
- గిన్నిస్ రికార్డుపై టీడీపీ గురి
- హైబ్రిడ్ విధానంలో 1875 క్లస్టర్లలో నిర్వహణ
- మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ ఈసారి మహానాడు
- మొత్తం 20 తీర్మానాలపై 65 మంది ప్రసంగాలు
- తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో ఏకంగా 1,875 క్లస్టర్లలో నిర్వహించనున్నట్లు వెల్లడి.
- మహిళామణులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ మహానాడు జరగనుందని పల్లా స్పష్టం.



ఈసారి తెలుగుదేశం పార్టీ నిర్వహించబోయే మహానాడు గిన్నిస్ రికార్డు సృష్టించనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో ఏకంగా 1,875 క్లస్టర్లలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళామణులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ఈ మహానాడు జరగనుందని పల్లా స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో భవిష్యత్ నాయకులను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికే ఈ క్లస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# హైకోర్టు విచారణకు హాజరవుతా కేజ్రీవాల్



న్యూఢిల్లీ, మే 25: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో నిందితులైన కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, దుర్గేశ్ పాఠక్ తదితరులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో జరిగే విచారణకు హాజరు కావాలని నిర్ణయించారు. ఈ కేసును విచారిస్తున్న బెంచ్ నుంచి జస్టిస్ స్వర్ణకాంత శర్మ తప్పుకొని.. ఆ బాధ్యతలను జస్టిస్ మనోజ్ జైన్ చేపట్టిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో నిందితులైన కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, దుర్గేశ్ పాఠక్ తదితరులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాగా, సోమవారం ఈ కేసు విచారణ బాధ్యతలు చేపట్టిన జస్టిస్ మనోజ్ జైన్.. నిందితుల తరపున మూడు పిటిషన్లు దాఖలైనట్లు తెలిపారు. విచారణను జూలై 16వ తేదీకి వాయిదా వేశారు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కాక్రోచ్ – జనతా పార్టీ వ్యవస్థాపకుడు




కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సీజేపీ ఎక్స్ అకౌంట్‌ను కేంద్రం బ్లాక్ చేయడాన్ని సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జాతీయ భద్రత పేరిట తమ అకౌంట్‌ను స్తంభింపజేయడాన్ని సవాలు చేశారు. అభిజిత్ తరపున అడ్వకేట్ నకుల్ గాంధీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు ఈ వారంలోనే విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సీజేపీ అకౌంట్‌తో జాతీయ భద్రతకు ముప్పు ఉన్నట్టు ఇంటెలిజెన్స్ బ్యూరో ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్రం సీజేపీ ఎక్స్ అకౌంట్‌ను బ్లాక్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సీజేపీ అకౌంట్‌ను ఎక్స్ బ్లాక్ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. గత నెలలో ఆన్‌లైన్‌లో సెటైరికల్ ఉద్యమంగా మొదలైన సీజేపీ యూవతలో భారీ పాప్యులారిటీ సొంతం చేసుకుంది. ఎక్స్ వేదికగా వేల మంది ఫాలోవర్లు వచ్చారు. ఇన్‌స్టాలో కూడా సీజేపీకి లక్షల్లో ఫాలోవర్లు వచ్చిపడ్డారు. యూఎస్‌ఏలో ఉంటున్న దీప్కే సీజేపీని పొలిటికల్ సెటైర్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే.

## జొన్న రైతులకు అండగా వైసీపీ యువజన విభాగం తరపున నాలుగవ రోజు అన్నదాన కార్యక్రమం







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

గత నాలుగు రోజులగా స్థానిక గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్న జొన్న రైతులకు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వైసీపీ ట్రెజరర్ మదన్మోహన్ రెడ్డి భోజనాల వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ పార్లమెంట్ సెక్రటరీ మరియు నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సద్దల సూర్యనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ ట్రెజరర్ మదన్మోహన్ రెడ్డి, పాణ్యం మండలం వైసీపీ యూత్ ప్రెసిడెంట్ సద్దల సుజిత్ రెడ్డి , జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగేంద్ర , జనార్ధన్, చోటు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాజుల పల్లెలో ట్రాక్టర్ బోల్తా



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది.సోమవారం గాజులపల్లె నుంచి బసాపురానికి నిర్మాణ సామగ్రి తరలిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టరు, ట్రాలీ బోల్తా పడ్డాయని స్థానికులు తెలిపారు.అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

డీలర్లకు వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ హెచ్చరిక

హోళగుంద పల్లె వెలుగు మే 25



ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను అధిక ధరలకు విక్రయించినా లేదా స్టాకులను బ్లాక్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని అగ్రి ఇన్‌పుట్ డీలర్లు, ఎరువుల వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో ఖరీఫ్ సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినంత ఎరువుల నిల్వలు ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నుంచి ఆధార్ కార్డు, పాస్‌బుక్ జిరాక్స్‌లు సేకరించి, వారి అవసరానికి అనుగుణంగా మొదటి, రెండో, మూడో విడతలుగా ఎరువులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి విక్రయానికి ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా దుకాణాల ముందు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాక్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు పారదర్శకంగా సేవలు అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారి హెచ్చరించారు.

# యుద్ధం వద్దు -శాంతి ముద్దు

ఇస్కఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభల పిలుపు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.




ప్రపంచ శాంతి, దేశాల మధ్య సౌభ్రాతృత్వం, స్నేహభావమే లక్ష్యంగా 'భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం' (ఇస్కఫ్) ప్రయాణిస్తోందని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగా శ్రీధర్ రావు స్పష్టం చేశారు. నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో ఇస్కఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఎస్. రియాజ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి మేధావులు, విద్యావంతులు, యువత, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగా శ్రీధర్ రావుతో పాటు రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.వి. శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి కె. వసంత బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1941లో మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల ఆధ్వర్యంలో 'ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్' పేరుతో ప్రారంభమైన ఈ సంస్థకు 84 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రపంచ శాంతి కోసం ఇస్కఫ్ నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. యుద్ధాలు ప్రపంచ మానవాళి మనుగడకే ప్రమాదకరమని, యుద్ధాల వల్ల నష్టపోయేది కేవలం సామాన్య ప్రజలేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా దేశం తన ఆయుధ మార్కెట్‌ను పెంచుకోవడం కోసం దేశాల మధ్య యుద్ధాలను పురికొల్పుతోందని, ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నది అమెరికాయేనని దుయ్యబట్టారు. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ సంక్షోభం ఏర్పడి, అనేక దేశాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని.. దీనివల్ల సామాన్యులకు తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితి దాపురిస్తోందని హెచ్చరించారు. ఇరాన్ అధ్యక్షులు మరణిస్తే కనీసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం కూడా తెలపకపోవడం దారుణమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సమాజంలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి, ప్రజలను విభజించి పాలిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొని, ప్రతిపక్షాలపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత సిగ్గుచేటన్నారు. అలాగే తెలంగాణలో ఇటీవల జరిగిన బండి సంజయ్ కుమారుడి అత్యాచార ఉదంతాన్ని వారు తీవ్రంగా ఖండించారు. నేడుగ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు సారా, నకిలీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారులు విచ్చలవిడిగా విస్తరించాయని, వీటికి బానిసలై యువత బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అనేక దొంగతనాలు, లైంగిక దాడులు, చిన్న పిల్లలపై అత్యాచారాలకు చెడు వ్యసనాలే కారణమవుతున్నాయన్నారు. కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రాణాలకు తెగించి దేశ ప్రజలందరికీ సేవ చేసింది కేవలం ప్రభుత్వ వైద్యులు, ప్రభుత్వ సిబ్బంది మాత్రమేనని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇస్కఫ్ ద్వారా సమాజంలోని యువకులను, మేధావులను ఏకం చేసి, సమాజాన్ని మేలుకొలిపే సమయం ఆసన్నమైందని వక్తలు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాలో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మేధావులు, యువత, విద్యార్థులు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం నంద్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా షేక్ అబులేష్ , జిల్లా అధ్యక్షులుగా ఎం షణ్ముఖరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ రియాజ్, జిల్లా ఉపాధ్యక్షులుగా సంజీవ రాయుడు, మధు కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్ బాబా ఫక్రుద్దీన్, సీఎన్ శివరాం రెడ్డి కోశాధికారిగా పి మురళీధర్, లతపాటు 27 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మా ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు ఉత్సవం





చిన్నారి హృదయాలలో ఉత్తమ వ్యక్తిత్వం, నైతిక విలువలు నింపండి - సమద్, అబులైస్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మా ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో పంద్రెండు చోట్ల నెలరోజులుగా నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు ఉత్సవం స్థానిక అంటి కోట మస్జిద్ లో ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ కన్వీనర్ మౌలానా ముహమ్మద్ హుసేన్ రషాది అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జమాఅతె ఇస్లామి హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఆల్ మేవ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముహమ్మద్ అబులైస్, నంద్యాల ముస్లిం జేఏసి కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జనాబ్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ పంద్రెడు చోట్లా నెలరోజులు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించి ఇంచుమించు ఏడు వందల మంది స్కూల్ పిల్లలకు ధార్మిక పరిధిలో నైతిక శిక్షణ ఇవ్వటం గొప్ప విషయమని, సామాజిక రుగ్మతలకు దూరం చేస్తూ జమాతుల్ ఉలెమా కృషిని అభినందించారు.మొక్కై వంగనిది మానై వంగదన్నట్లు బాల్యం నుండే మంచి అలువాట్లు, సెల్ ఫోన్ వాడకం నియంత్రించాలని తల్లితండ్రులకు హితవు పలికారు. అబులైస్ మాట్లాడుతూ సరిఅయిన పెంపకం లేని పిల్లలు పెద్దయ్యాక కుటుంబం తీర్చిదిద్దుకోలేక పోతున్నారని, ఇలాంటి శిక్షణా తరగతులు చాలా అవసరం అన్నారు. మౌలానా అబ్దుల్లా మాట్లాడుతూ పిల్లలు ఇంటా బయటా ఎలా ఉండాలి అన్న నైతిక విలువలు బోధించటం జరిగింది అన్నారు. ఇఖ్రా స్కూల్ కరెస్పాండెంట్ హాఫీజ్ అష్వాఖ్ మాట్లాడారు. మౌలానా హుసేన్ నెలరోజులుగా సమ్మర్ క్లాసెస్ నిర్వహణా, బోధనా వివరించి వచ్చే సంవత్సరం జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అంతా సమ్మర్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు, తల్లితండ్రులు ఫౌండేషన్ సభ్యులు హాఫిజ్ వాహేద్, హాఫీజ్ షఫీవుల్లాహ్,హాఫీజ్ ముహమ్మద్ షాకీర్, హాఫీజ్ రహమతుల్లాహ్, కరీముల్లా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా పిల్లలకు సర్టిఫికేట్ ప్రధానం చేశారు. హాఫీజ్ ముహమ్మద్ షరీఫ్ దుహాతో కార్యక్రమం ముగిసింది.

# కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిందే

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 25:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గైర్హాజరు అవుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిందేనని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి చాలామంది అధికారులు గైర్హాజరవుతున్నారు. కొంతమంది మండల స్థాయిఅధికారులు వేదిక కార్యక్రమానికి క్రింది స్థాయి సిబ్బందిని చేతులు దులుపుకుంటున్నారు. మండలంలో కొందరు అధికారుల పనితీరు సరిగా లేదని జిల్లా కలెక్టర్ చేత ఎన్నో మార్లు చీవాట్లు తిన్నారు. అయినప్పటికీ అధికారులలో ఎటువంటి మార్పు కనపడటం లేదు. చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని వారాలుగా అధికారుల పనితీరులో ఎటువంటి మార్పు రాలేదు సరి కదా, మాకేమిటి అంటూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజలు ప్రస్తావించిన సమస్యలపై సత్వరమే పరిష్కరించడంలో చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ, కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. సోమవారం నాడు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఉదయం 9:30 కి మండల తాసిల్దార్ పద్మావతమ్మ, డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం మాత్రమే సకాలంలో హాజరయ్యారు. మిగిలిన అధికారులందరూ 10 గంటలు దాటిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో పాలుపంచుకోలేదు. ఈ కార్యక్రమం పై అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. పరిస్థితి ఇదే విధంగా ఉంటే, రాను రాను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అభాసు పాలయ్యే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈనెల 19న గిరిజన ప్రాంతాలలో జన్భాగే దారి కార్యక్రమానికి కూడా క్రింది స్థాయి అధికారులు పాల్గొనడం కొ సమెరుపు.

# యాళ్లూరులో ప్రతిష్టాత్మక ఎం.ఎస్.ఎం.ఇ పార్కుకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా








**పల్లె వెలుగు గోస్పాడు.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్కు" (రాష్ట్రవ్యాప్తంగా 175 ఎం.ఎస్.ఎం.ఇ ఇండస్ట్రియల్ పార్కులు) మరియు "ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" పథకంలో భాగంగా, నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో రూ. 16.40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన ఎం.ఎస్.ఎం.ఇ పార్కుకు సోమవారం రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్థానిక యువతకు సొంత గ్రామాల పరిసరాల్లోనే ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా, ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన అత్యంత వేగంగా పూర్తి చేసి, త్వరలోనే పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ప్లాట్లను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని, యాళ్లూరు పార్కుకు సంబంధించి 9 ఎకరాల భూమి ఇప్పటికే ఏపీఐఐసీ ఆధీనంలో ఉందని తెలిపారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా మౌలిక వసతుల కల్పనను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా నియోజకవర్గాల వారీగా ఎం.ఎస్.ఎం.ఇ పార్కుల వివరాలు: 1.నందికొట్కూరు నియోజకవర్గం: తంగడంచ గ్రామం (జూపాడు బంగ్లా మండలం) - 50.00 ఎకరాలు (241 ప్లాట్లు) 2.డోన్ నియోజకవర్గం: మేము జగదుర్తి గ్రామం (డోన్ మండలం) - 36.09 ఎకరాలు (38 ప్లాట్లు) 3.బనగానపల్లె నియోజకవర్గం: ఇటిక్యాల గ్రామం (కొలిమిగుండ్ల మండలం) - 59.97 ఎకరాలు (266 ప్లాట్లు - 23 కేటాయించబడ్డాయి) 4.ఆళ్లగడ్డ నియోజకవర్గం: ఆర్. కృష్ణాపురం గ్రామం (ఆళ్లగడ్డ మండలం) - 44.04 ఎకరాలు (228 ప్లాట్లు). ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికినట్లయిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, యాలూరు సొసైటీ చైర్మన్ గంగు వెంకటరెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, వంటివెలగల భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి , హుస్సేన్, బాలిశ్వర్ రెడ్డి , మనోజ్ , ఏపీఐఐసీ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# పద్మశాలి విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభకు పట్టాభిషేకం పురస్కారాలు






**నంద్యాల ప్రతినిధి. మే 25 (పల్లె వెలుగు ):**

ఉమ్మడి కర్నూలు జిల్లా పద్మశాలి సంఘం ప్రతిభగ పట్టాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.నంద్యాల పట్టణంలోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దేవాలయ కళ్యాణమండపం నందు కర్నూలు జిల్లా పద్మశాలి సంఘంఅధ్యక్షులు భీమనపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరవనీయులు కందగట్ల స్వామి ఉపాధ్యక్షులు వర్ధినరసింహులు ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం గుత్తికొండ ధనుంజయ రావు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు భీమనపల్లె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతిభకు పట్టాభిషేకం పురస్కారాలను గత ఐదు సంవత్సరముల నుంచి అందజేస్తున్నామని తెలిపారు.పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మరియు ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థులకు మొదటి బహుమతి పదివేల రూపాయలు, రెండవ బహుమతి 7500 మూడో బహుమతి 5000 రూపాయలు మరియు కన్సోలేషన్ బహుమతులను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు 2000 రూపాయలు ప్రోత్సాహక బహుమతి మరియు ప్రశంసా పత్రం మెమొంటోలు ఇవ్వడం జరిగినది. 140 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రశంసా పత్రములు ఇవ్వడం జరిగినది .శ్రీ అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.అలాగే గుత్తికొండ ధనుంజయ రావు మాట్లాడుతూ మన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి ఐఏఎస్ లో ఐపీఎస్ లు సాధించాలని కోరారు. పద్మశాలి లందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొంకతి లక్ష్మీనారాయణ పుత్తరామకృష్ణ గాజుల శంకర్ చెన్నా వెంకటేశ్వర్లు జివి రామయ్య సప్ప మణికంఠ చెన్నా శ్రీనివాసులు గాజుల బ్రహ్మ కూడప్పసుబ్రహ్మణ్యం శిరసాల రామచంద్రుడు కోట బాల వెంకటసుబ్బయ్య గాజుల వేణుగోపాల్ వద్దంటే వెంకట సతీష్ సింగర్ సురేష్ కోడి పరమేశ్వరుడు గాజుల పెద్ద పుల్లయ్య గుర్రం శ్రీనివాసులు మద్దాల మోహన్ కుమార గాజుల ఎర్రయ్య దోమల చక్రపాణి పల్లె ఈశ్వరయ్య చేపూరి మురళీకృష్ణ భీమర పల్లె పురంధర్ కుమార్ తాటబత్తుల సుబ్బ నరసయ్య శ్యామల సోమా బ్రహ్మానందం జోరు బండి శ్యామల గుర్రం కృష్ణవేణి కుల బాంధవులు మహిళ లు మరియు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు దేవస్థానం సన్నిధిలో జడ్జిలు పూజలు



**పాణ్యం మే 25 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధి నందు సోమవారం కర్నూల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లీశ్వరి, చత్తూరు జిల్లా వాయిల్ పాడ్ జూనియర్ సివిల్ జడ్జి అరవింద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణ, ఆలయ అర్చకులు నారాయణస్వామి, కృష్ణయ్య స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకములు,అర్చనలు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేసి, ఆశీర్వాద మండపం నందు శాలువా, పూలమాలతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు గణేష్ స్వామి,ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరులో రూ.9.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**హోళగుంద పల్లె వెలుగు మే 25**



ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేద ప్రజలకు వరంగా మారిందని ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. సోమవారం ఆలూరులోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.9,43,584 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోళగుంద మండలానికి చెందిన మన్సూర్ సాబ్‌కు రూ.60,834, ఎల్లార్తి గ్రామానికి చెందిన తోవి శివశంకర్‌కు రూ.45,195 సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో కార్పొరేట్ వైద్యం పొందలేని పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే ఐదోసారి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం విశేషమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న వైకుంఠం జ్యోతి, శివప్రసాద్‌ల సేవలను లబ్ధిదారులు ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలా సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, జిల్లా స్థాయి నాయకులు, టిడిపి అనుబంధ సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రహస్య ప్రదేశంలో మొజ్తాబా

**-అమెరికా ఇంటెలిజెన్స్ నివేదిక**

**వాషింగ్టన్ : పల్లె వెలుగు మే 25**



ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ భద్రతా వలయం మధ్య గుర్తు తెలియని ప్రదేశంలో ఉన్నారని, ఆయన వద్దకు వెళ్లేందుకు కొద్ది మందికి మాత్రమే అనుమతి ఉన్నదని అమెరికా ఇంటెలిజెన్స్ అధికారులను ఉటంకిస్తూ సీబీయస్ న్యూస్ తెలియజేసింది. అమెరికా ఇంటె లిజెన్స్ అధికారుల నివేదిక ప్రకారంసందేశాలు ఇచ్చేందుకు ఖమేనీ కీలక కొరియర్ల వ్యవస్థపై ఆధారపడ్డారు. తద్వారా తాను ఎక్కడ ఉన్నదీ ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నారు. శాంతి ఒప్పందం కోసం అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చలలో జాప్యానికి ఇది కూడా ఓ కారణం. అమెరికా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్న ఇరాన్ అధికారులు సైతం ప్రభుత్వ పెద్దలకు సమాచారాన్ని చేరవేయడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇంటెలిజెన్స్ అధికారులు చెబుతున్న వివరాల ప్రకారంఅమెరికా తరఫున ప్రతిపాదనలు, ఒప్పందం వివరాలు పంపిన ప్రతిసారీ ఇరాన్ వైపు నుంచి స్పందన రావడానికి చాలా కాలం పడుతోంది. ఇంటెలిజెన్స్ అధికారులు చెబుతున్న వివరాల ఒప్పందం వివరాలు పంపిన ప్రతిసారీ ఇరాన్ వైపు నుంచి స్పందన రావడానికి చాలా కాలం పడుతోంది.

# క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించండి కమిషనర్ చల్లా ఓబులేసు

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వండి**

**'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణకు 14 అర్జీలు**






**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర ప్రజల నుంచి వివిధ రూపాల్లో అందుతున్న అర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటించి, సమస్య తీవ్రత, పరిష్కార మార్గాలను పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులకు సూచించారు. కింది స్థాయి ఉద్యోగులపై భారం ఉంచేసి, సాంకేతికంగా సమస్యను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ప్రాంతాన్ని సందర్శించినప్పుడు సమస్యను పూర్తిగా గ్రహించి, పరిష్కారం కనుగొనడం సులభమవుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు శాశ్వతంగా పరిష్కరించి, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచుదామని కమిషనర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.(ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ & ఆర్వో జునైద్, ఎస్‌ఈ రమణమూర్తి, ఇంచార్జీ సిటి ప్లానర్ వై.వి. వెంకటరమణ, ఆర్వో స్వర్ణలత, వాజిద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములు కౌలుకు వేలం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 25:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న వివిధ దేవాలయాలకు సంబంధించి న భూములను ఒక ఏడాది నిమిత్తమై కౌలుకు వేసుకునేందుకుగాను సోమవారం వేలంపాటలను నిర్వహించారు. ఈర్నపాడు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ ఈశ్వర కోదండ రామస్వామి దేవస్థానంల కు సంబంధించి 47.23 ఎకరాల భూమికి వేలంపాటలు నిర్వహించారు. ఈ ఏడాది వేలం పాటల్లో పది లక్షల 7300 రూపాయల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం తొమ్మిది లక్షల 57,600 రూపాయలు వచ్చింది. లక్ష 7వేల 300 రూపాయలు ఆదాయం వచ్చింది. బి కోడూరు గ్రామంలోని చెన్నకేశవ దేవస్థానం కు సంబంధించి 21.53 ఎకరాల భూమిని వేలం వేశారు. ప్రస్తుతం వేలంపాటల్లో ఆరు లక్షల 41 వేల రూపాయలు రాగా గత సంవత్సరం ఐదు లక్షల 90 వేల రూపాయలు వచ్చింది. ఈ ఏడాది 51 వేల రూపాయల ఆదాయం వచ్చింది. ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించిన 2.50 ఎకరాలు భూమిని వేలం వేశారు. ప్రస్తుతం 97, వేల ఆదాయం రాగా, గత సంవత్సరం 96,000 వచ్చిందని, ఇక్కడ వెయ్యి రూపాయల ఆదాయం మాత్రం లభించింది. ఈ వేలంపాట కార్యక్రమాలలో దేవస్థానముల పర్యవేక్షణాధికారి, వెలుగోడు గ్రూపు దేవస్థానంల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్ధన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్, ఈర్నపాడు దేవస్థానం చైర్మన్ చిన్న కాశన్న, ధర్మకర్తల మండలి సభ్యులు సిద్ధం ప్రతాపరెడ్డి, బండి శ్రీనివాసులు, అన్నెం శంకర్ రెడ్డి, దేవస్థానం అర్చకులు పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. బి కోడూరు దేవస్థానం కు సంబంధించి చైర్మన్ ఉదయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండమాల చలమయ్య,ఓంకారం సిద్దేశ్వర స్వామి దేవస్థానం కు సంబంధించి చైర్మన్ అల్లే చెన్నారెడ్డి,

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి -సీఐ వెంకట్రామిరెడ్డి





**ఎస్ఐ నాగార్జునతో కలిసి శాంతి కమిటీ సమావేశం**

**పల్లెవెలుగు-ప్యాపిలి**

ముస్లిం సోదరులంతా రాబోయే పవిత్ర బక్రీద్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్యాపిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ప్యాపిలి సర్కిల్ కార్యాలయంలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముస్లిం పెద్దలు, శాంతి కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్యాపిలి ఎస్ఐ నాగార్జునతో కలిసి సీఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, త్యాగానికి ప్రతిరూపమైన బక్రీద్ పండుగను అందరూ కలిసికట్టుగా, మతసామరస్యంతో జరుపుకోవాలన్నారు. పండుగ వేడుకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "ముస్లిం సోదరులు పండుగను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలి. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను, వదంతులను ఎవరూ నమ్మవద్దు. ఎలాంటి సమస్యాత్మక పరిణామాలు చోటుచేసుకున్నా తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎస్ఐ నాగార్జున మాట్లాడుతూ, ఈద్గాల వద్ద ప్రార్థనల సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని, పట్టణంలో ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ కూడా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్యాపిలి మండల ప్రభుత్వ ఖాజీ మహబూబ్ ఖాన్, మస్తాన్, షేక్ హుస్సేన్,నిజాముద్దీన్, కొలిమి బషీర్, కాజా, మిర్చి ఖాజా, బీరువా బాషా, మాలిక్,సుభాన్, ఖాసింవలి, జిలాన్, ఈదుర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ విధ్వంసకులపై ఉదాసీనత తగదు





**బాధ్యులపై భారీ జరిమానాలు విధించండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

నగరాన్ని అందంగా, సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా లక్షల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సుందరీకరణ పనులపై పోస్టర్లు, బ్యానర్లు అతికించి పాడు చేసే వారిపై ఉదాసీన వైఖరి ప్రదర్శించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. బళ్ళారి చౌరస్తా వద్ద ఇటీవల జాతీయ రహదారి రిటైనింగ్ వాల్‌పై రంగులు వేసి అందంగా తీర్చిదిద్దగా, కొందరు పోస్టర్లు అతికించి పాడు చేశారు. అలాగే డివైడర్లకు పోస్టర్లు అతికించి అపరిశుభ్రంగా మార్చారు. సోమవారం సదరు ప్రాంతాలను సందర్శించిన కమిషనర్, సంబంధిత వ్యక్తులకు కాల్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని, లేకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బ్యానర్లు, పోస్టర్లు అతికించే వారిపై ఎలాంటి ఉదాసీన వైఖరి తగదని, కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారీ జరిమానాలు విధించడంతోపాటు అవసరమైతే కేసులు సైతం నమోదు చేయాలని ఆదేశించారు. ఫ్లెక్సీల ప్రింటింగ్ నిర్వాహకులు, బ్యానర్లు అతికించే వారితో త్వరలో సమావేశం నిర్వహించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వచ్ఛత పనులకు ఆటంకం కలిగిస్తున్న సమస్యలను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని నోడల్ అధికారి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

**బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన గోనెగండ్ల మండల సమగ్ర శిక్ష అవుట్‌సోర్సింగ్ అకౌంటెంట్ శ్రీనివాసులు కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అందజేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుడి భార్య మంజులకు ఈ చెక్కును కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీనివాసులు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి జరిగిన నష్టాన్ని, విషాదాన్ని ప్రభుత్వం గుర్తించి తక్షణ సహాయంగా ఈ ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడిన కలెక్టర్, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబానికి లభించాల్సిన ఇతర సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరేలా తక్షణమే దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోక్ రాజు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి





**ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**'రీ ఓపెన్' కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను అధికారులు మరింత శ్రద్ధ, బాధ్యతతో వ్యవహరించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కలిసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. పిటిషనర్లకు అధికారులు అందించే ఎండార్స్‌మెంట్ స్పష్టంగా, అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితి ఉంటే, అందుకు గల కారణాలను కూడా పిటిషనర్లకు పూర్తిగా వివరించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసి, పరిష్కారానికి అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా "రీ ఓపెన్" మరియు "ఇంప్రాపర్ రెడ్రెసల్" (సరిగ్గా పరిష్కారం కాని) కేసుల శాతాన్ని పూర్తిగా తగ్గించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎస్సీ కమిషన్‌కు అందిన అర్జీలపై వెంటనే 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివప్రసాద్ రెడ్డి, రామసుబ్బయ్య, మరియు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ లేని సేవలతో ప్రయోజనం శూన్యం





**ఉద్యోగ విధుల్లో బాధ్యతారాహిత్యం పనికిరాదు**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రభుత్వ ఉద్యోగం పొందాక క్రమశిక్షణ లేకుండా అందించే సేవలతో ప్రయోజనం ఉండదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. సోమవారం చెక్‌పోస్ట్, రాజ్‌విహార్, పెద్దపాడు ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్థానిక వై. జంక్షన్ వద్ద చెత్తతో నిండిన డస్ట్‌బిన్‌లు, పుష్‌కార్టులు ఉండటంతో ఆరా తీశారు. కాంపాక్టర్ డ్రైవర్ విధుల్లో క్రమశిక్షణ లేదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ దృష్టికి సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ తీసుకువచ్చారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన కమిషనర్, వెంటనే డ్రైవర్‌ను బదిలీ చేయాలని ఆదేశించారు. చెత్తా తరలింపు జరగకపోతే పారిశుద్ధ్య పనులు సజావుగా ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. పారిశుద్ధ్యం లోపించే పరిస్థితి ఏర్పడినప్పుడు ఇతర శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ల సహాయం తీసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సిబ్బందిపై నియంత్రణ పెట్టలేకపోతే పైఅధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధ్యతారాహిత్యంగా పనిచేయొద్దని హితవు పలికారు. అలాగే పెద్దపాడు పలు వీధుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రధాన రహదారి ఇరువైపులా, వీధుల్లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, అపరిశుభ్రత ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే స్వచ్ఛత పనులు చేపట్టాలని, వారం తర్వాత మళ్లీ వస్తానని, పరిస్థితి మారకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం ఇటీవల రాష్ట్ర మంత్రి టీ.జీ. భరత్ గుప్తా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు అశోక్‌నగర్ పంప్ హౌస్, పున్నమి హోటల్ వెనుక ఉన్న మున్సిపల్ స్థలాలను కమిషనర్ పరిశీలించారు. వీలైనంత త్వరగా అనువైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్‌ఈ రమణమూర్తి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ షాలిబాష తదితరులు పాల్గొన్నారు.

# తాండ్రపాడులో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన

**సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్ శంకుస్థాపన..**
**పైలాన్ ఆవిష్కరించిన కలెక్టర్, ఎమ్మెల్యే -'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' దిశగా అడుగులు -**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**






విజయవాడలో నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' ఎంఎస్‌ఎంఈ గ్రోత్ సమ్మిట్ – 2026 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్‌ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా కర్నూలు మండలం బి.తాండ్రపాడు టిడ్కో గృహాల సముదాయంలో నూతనంగా నిర్మించనున్న 'ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్' వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ప్రత్యక్ష ప్రసారం (లైవ్) ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి వర్చువల్ శంకుస్థాపన అనంతరం, బి.తాండ్రపాడు టిడ్కో గృహాల సముదాయం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కలిసి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుకు భూమిపూజ చేసి, పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పరిశ్రమల శాఖ అధికారులు, టిడ్కో అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరల పెంపుతో పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం

**పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలి**

**కర్నూలు ఆర్డీఓకు కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత వినతి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులతో పాటు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, ఎరువుల ధరలను విపరీతంగా పెంచుతూ అటు సామాన్య ప్రజలను, ఇటు రైతులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత తీవ్రంగా ఆరోపించారు. సోమవారం కర్నూలు నగరంలోని ఆర్డీఓ (=ఋూ)ను కాంగ్రెస్ మహిళా నాయకులు కలిసి, పెరిగిన ధరలను తగ్గించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీసాల సుమలత మాట్లాడుతూ... దేశంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు నిత్యం వాడే గ్యాస్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో బ్రతుకు బండి సాగించడం భారంగా మారిందన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచేసి అన్నదాతల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగిపోతుంటే, పండిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ఎరువులు, బొగ్గు ధరలను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజలపై, రైతులపై ఉన్న భారాలను తగ్గించేలా ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**హోళగుంద పోలీస్ స్టేషన్‌లో శాంతి సమావేశం**

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి**



**హోళగుంద పల్లె వెలుగు మే 25**



బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవి శంకర్ రెడ్డి సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హోళగుంద పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ఎలాంటి గొడవలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో గోవధ నిషేధం అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ నడుచుకోవాలని తెలిపారు. ఇరు వర్గాల మత పెద్దలు తమ తమ యువతను అదుపులో ఉంచుకొని శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. పండుగను సోదరభావంతో నిర్వహించి హోలగుంద మండలంలో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సై దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది, మత పెద్దలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వివాహిత మృతి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 25 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామానికి చెందిన తలారి మహేశ్వరి(32) అనే వివాహిత మహిళ గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుందని గ్రామస్తులు తెలిపారు. శనివారం నాడు మహేశ్వరి గడ్డి మందు తాగిందని, ఆమెను వెంటనే చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహేశ్వరి కో లుకోలేక సోమవారం మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. మహేశ్వరికి ఇరువురు ఆడపిల్లలు సంతానం కాగా, ఉపాధి పనుల్లో పాలుపంచుకుంటూ ఉండేదని, మహేశ్వరిమృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. కుటుంబ కలహాల కారణంగానే మహేశ్వరి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

# ఆవులను తరలిస్తే చర్యలు: ఎస్సై







**మహానంది, పల్లె వెలుగు**

ఆవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం రాత్రి మహానంది మండలం గిద్దలూరు - నంద్యాల రహదారి ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద భారీ గేట్లు ఏర్పాటు చేశారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎవరైనా పశువులను తరలిస్తే వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని, లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నిత్యం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది రాజీవ్, వెంకటేశ్వర్లు, రమణ, రోడ్డు భద్రత సిబ్బంది లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పోలీస్ (పి జి ఆర్ ఎస్)ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 122 ఫిర్యాదులు

**ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా.**



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**



నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు నిర్వహించిన (పి జి ఆర్ ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ అర్జీదారుల నుండి 122 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. అనంతరం చట్టపరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా మరియు ఫిర్యాదులను పునరావడం కాకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

# ప్రజా సమస్యలపై కలెక్టరేట్‌లో బీఎస్పీ నిరసన -వినతి పత్రాల అందజేపు

**ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి**

**పత్తి సీజన్ నేపథ్యంలో రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేయాలి -జిల్లా కలెక్టర్‌కు బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థల అక్రమ వసూళ్లను అరికట్టాలని, అలాగే పత్తి సాగు సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన యూరియా, ఎరువులను ముందస్తుగా అందుబాటులో ఉంచాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కర్నూలు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బీఎస్పీ నాయకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలిసి ఈ మేరకు రెండు వేర్వేరు వినతి పత్రాలను (మెమొరాండం) అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా నాయకులు మాట్లాడుతూ... జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను పవిత్రమైన సేవగా కాకుండా, పూర్తిగా లాభాపేక్షతో కూడిన వ్యాపారంగా మార్చేశాయని మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా పెంచిన ఫీజులను తక్షణమే అదుపు చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో నిరుపేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లను తప్పనిసరిగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులను బ్లాక్ మార్కెట్ దందా నుండి కాపాడాలి: జిల్లాలో అత్యధిక శాతం మంది రైతులు పత్తి సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతి ఏటా సీజన్ మొదట్లోనే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి ప్రైవేట్ వ్యాపారులు రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న యూరియా, కాంప్లెక్స్ ఎరువుల దందాను అరికట్టాలన్నారు. అన్ని మండల కేంద్రాల్లో, ఆర్బీకే కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను ముందస్తుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నిశ్చిత ధరల కంటే ఎక్కువ రేట్లకు అమ్మే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసి, టాస్క్‌ఫోర్స్ తనిఖీలతో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుదిప్ప సామేలు, ఉపాధ్యక్షులు బోయ రవికుమార్, ప్రధాన కార్యదర్శి హెచ్. రామలింగయ్య, జిల్లా సలహాదారు/కార్యదర్శి ఎమ్. సుంకన్న, మైనార్టీ నాయకులు సలీం భాష తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రహత్' వరం

**రూ.1.5 లక్షల వరకు ఉచితంగా నగదు రహిత (క్యాష్‌లెస్) వైద్యం - ప్రమాదం జరిగిన వెంటనే '112' హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి**

**విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ విన్నపం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నిత్యం పనుల నిమిత్తం ద్విచక్ర వాహనాలు, ఆటోలపై ప్రయాణించే విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు, ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడితే వారి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర (కూటమి) ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన 'పీఎం-రహత్' (గ్రావీ--=ూానాూ) పథకం ఒక గొప్ప వరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లభించే ఉచిత వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ... జీవనోపాధి కోసం ప్రతిరోజూ గ్రామాలు, పట్టణాల నుండి ప్రయాణాలు చేసే వారు అనుకోని ప్రమాదాలకు గురైతే ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నగదు రహిత (క్యాష్‌లెస్) ఉచిత చికిత్సను అందుబాటులోకి తెచ్చిందన్నారు. పథకం యొక్క ముఖ్య విశేషాలు: రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం: రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నెట్‌వర్క్ ఆసుపత్రులలో రూ.1.50 లక్షల (ఒక లక్ష యాభై వేల రూపాయల) వరకు ఉచిత అత్యవసర వైద్యం అందుతుంది. 7 రోజుల పాటు చికిత్స: ప్రమాదం జరిగిన తేదీ నుండి మొదటి ఏడు రోజుల వరకు బాధితులకు ఎలాంటి చేతి డబ్బులు లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు. దేశవ్యాప్తంగా వర్తింపు: మన రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోని ఏ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగినా భారత పౌరులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 112: ప్రమాదం జరిగిన వెంటనే బాధితులు లేదా స్థానికులు 112 అనే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో చేతిలో రూపాయి లేకపోయినా ప్రాణాలు కాపాడే ఈ 'పీఎం-రహత్' పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ప్రమాద సమయాల్లో అప్రమత్తంగా ఉండి కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుండి కాపాడుకోవాలని కమ్మరి పార్వతమ్మ మరియు కార్పొరేషన్ డైరెక్టర్లు తమ ప్రకటనలో కోరారు.

# సమిష్టి కృషితోనే ' స్వచ్ఛ' నగరం సాధ్యం

**'స్వచ్ఛత'లో ప్రజల భాగస్వామ్యం అవసరం**

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**








రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ద్వారా అత్యంత శుభ్రమైన నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు నగరపాలక యంత్రాంగం శ్రమిస్తుందని, నగర ప్రజలు తమ వంతు సహకారం అందిస్తేనే అది ాధ్యమవుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం బి.క్యాంపు సిల్వర్ జూబ్లీ కళాశాల వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదచారులతో కలిసి కమిషనర్ రహదారులపై స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యం, స్వచ్ఛత ఆవశ్యకతపై పాదచారులకు కమిషనర్ వివరించి చైతన్యపరిచారు. ప్రతి వ్యాపారి తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని దుకాణదారులకు సూచించారు. ప్రతి వాణిజ్య దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఉండేలా శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెలరోజులపాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలో ఎల్లో, రెడ్ పాయింట్లు, చెత్త పోగులు ఉండే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పూర్తిగా శుభ్రం చేస్తామన్నారు. నగరపాలక అధికారుల నుంచి పారిశుద్ధ్య కార్మికుల వరకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో కర్నూలు నగరం అగ్రస్థానంలో ర్యాంకు సాధించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నగరం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్, నగరపాలక రిటైర్డ్ మేనేజర్ ఎన్. చిన్నరాముడు, లలితా కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలకల్ లో ప్రారంభం కానున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు





సి. బెళగల్ . మే 25 ( పల్లె వెలుగు ):

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సి. బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం నందు మంగళవారం నుండి శు క్రవారం వరకు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంచే ఆవిష్కరింప చేశారు. మంగళవారం నుండి గురువారం వరకు సాయంత్రం 6-00 గం. నుండి మూడు రోజులపాటు కర్నూలు నగరానికి చెందిన ఈ. ఆర్. కె. వి. ప్రసాదరావుచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం సాయంత్రం 4.00 గం. నుండి గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిరం అర్చకులు ఆవుల తిక్కన్న, జి. సోమప్ప, వై. వేంకటేశ్వర్లు, వై. శోభన్ బాబు, వై. శేఖర్, ఎ. దస్తగిరి, వై. గోపాల్, తపాల వెంకటేశ్, జె. సుంకన్న, డి. పరసురాముడు, డి. మల్లేశ్, బి. శ్రీనివాసులు, ఎ. చిన్నబసన్న, ఎ. పెద్దబసన్న తదితరులు పాల్గొన్నారు.

# పలాయనం వద్దు పట్టుదలే ముద్దు

పల్లె వెలుగు :



మనిషి జీవితం కష్ట సుఖాల మయం కష్టాలు ఎదురైతే కాడి పడేయదు సమస్యలు చూసి. పలాయనం వద్దు అపజయాలు ఎదురైతేఅడుగు వెనుకేయద్దు యువత మేలుకో నీశక్తిని నీవు నమ్ముకో సవాళ్ల ఏవైనా ఎదురొడ్డి నిలువు చిన్న వైపుల్యానికి విసిగిపోకు లక్ష్యం చేరే వరకు పట్టుదల వీడకుజీవితం గెలుపు ఓటముల విష వలయం ఓటమి అనేది గెలుపుకు తొలి మెట్టు పట్టుదలే నీ పెట్టుబడి కావాలి.సమస్యను చూసి భయపడి పారిపోకు ధైర్యంగా ముందుకు సాగుతానే నీ గుర్తింపు పోరాడి నిలిస్తేనే విజయం దక్కుతుంది జీవితంలో ఒడిదొడుకులు ఎత్తు పల్లాలు సహజం నిరాశతో వెనకడుగు వేయద్దు.ఓటమిని చూసి కుంగి పోవద్దు.చీకటిని చూసి సూర్యుడుపారి పోతాడా? సముద్ర కెరటం ఎగిసిపడటం ఆపుతుందా?ఈదురు గాలులు వచ్చిన మేఘాలు వర్షించక ఆగుతాయా?అడ్డంకులు ఎదురైన దాటుకుంటూ వెళ్ళాలి.పలాయనం వద్దుపట్టుదలే ముద్దు సంకల్పమే నీ సక్సెస్ మంత్రం కావాలి నిరంతర శ్రమయే నీవిజయానికి దారిదీపమై వెలుగాలి ఆత్మవిశ్వాసమేనీఆయుధం కావాలి.ధైర్యం పట్టుదల నీకార్యచరణ కావాలి.జీవితంలో కష్టాలువస్తె పారిపోవద్దుచేసే పని పై ఇష్టాన్ని పెంచుకోవాలి.వర్క్ ఈజ్ వర్షిప్. నీజీవన శైలి కావాలిగమ్యాన్ని చేరేవరకు విశ్రమించవద్దు. నిలబడి పోరాడటమే నిజమైన వ్యక్తిత్వం సమస్యలను చూసి భయపడి పారిపోవద్దు. పోరాడి సాధించాలి. నవతరానికి స్ఫూర్తిగా నిలవాలి.పట్టుదలతో ముందడుగువెస్తే విజయం నీ సొంతమవుతుంది. పలాయన వాదానికి చరమగీతం పాడాలి ప్రగతి వాదానికి చేయూతనివ్వాలి. నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్.

# ఘనంగా 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం

మే 25 ( పల్లె వెలుగు ):



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము () సోమవారం సాయంత్రం ఈ అవార్డులను ప్రదానం చేశారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో నేడు 66మందికి అందజేయగా.. మిగతా వారికి రెండో విడతలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, కుమారస్వామి, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూములు, 22ఏ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు





ప్రజల భూ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో చుక్కల భూములు మరియు 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా, చట్టబద్ధంగా మరియు వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం 16 మందికి ల్యాండ్ ప్రొసీడింగ్స్ పత్రాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ గతంలో 22ఏ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులలో మొదటి విడతలో 111 దరఖాస్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత భూ యజమానులను పిలిపించి, వారి ల్యాండ్ ప్రొసీడింగ్స్ ఆధారంగా వెబ్‌ల్యాండ్ రికార్డులను సరిచేసి, అవసరమైన చోట ప్రభుత్వ భూమిగా నమోదైన వివరాలను పట్టా భూములుగా క్రమబద్ధీకరించి, 22ఏ నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రెండో విడతలో 56 దరఖాస్తులను పరిష్కరించి, మొదటి విడతలో అనుసరించిన విధానాన్నే అమలు చేస్తూ సంబంధిత రికార్డులను పూర్తిగా నవీకరించినట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం, ఆర్‌డీఓ, తహసిల్దార్ వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పులు పూర్తి చేసి, జిల్లా రిజిస్ట్రార్‌కు సమాచారాన్ని పంపించి 22ఏ జాబితా నుండి తొలగింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. చుక్కల భూముల సమస్యలపై మాట్లాడుతూ, 22ఏ జాబితాలో ఉన్న భూమి ప్రభుత్వ భూమి కాదని, రహదారి లేదా పోరంబోకు కాదని నిర్ధారణ అయిన తర్వాతే నిషేధిత జాబితా నుండి తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. 2017 చుక్కల భూముల చట్టం ప్రకారం, సంబంధిత భూమి 2005 సంవత్సరం నుంచే దరఖాస్తుదారుడి ఆధీనంలో ఉన్నట్లు నిరూపించాల్సి ఉంటుందని, ఇందుకు తప్పనిసరిగా దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా భూ రికార్డుల చరిత్రను వివరిస్తూ, బ్రిటిష్ కాలంలో 1927లో రూపొందించిన సెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో అనేక పట్టా భూములు పొరపాటున "జీడీ" గా నమోదు చేయబడి పక్కన చుక్కలు పెట్టబడినట్లు తెలిపారు. అయితే "జీపీ"గా నమోదైన భూములు మాత్రం ఖచ్చితంగా ప్రభుత్వ భూములేనని వివరించారు. దరఖాస్తుల పరిశీలన కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని, ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్, సంబంధిత ఆర్‌డీఓ, తహసిల్దార్, ఏడీ సర్వే మరియు జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. 2017 చట్టానికి ముందు 12 సంవత్సరాలపాటు భూమి ఆధీనంపై ట్రాన్సాక్షన్లు, లింక్ డాక్యుమెంట్లు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 16 దరఖాస్తులను క్లియర్ చేసి ల్యాండ్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో 111 మరియు 56 దరఖాస్తులను వేగంగా పరిష్కరించినట్లే, ప్రస్తుత దరఖాస్తులను కూడా రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి ఎక్కువగా కుటుంబ ఆస్తి వివాదాలు, అన్నదమ్ముల మధ్య భూ పంపకాల సమస్యలు వస్తున్నాయని, ఇటువంటి సివిల్ వ్యవహారాల్లో రెవెన్యూ లేదా పోలీసు అధికారులు జోక్యం చేసుకోరాదని చట్టం స్పష్టం చేస్తోందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి కుటుంబ సభ్యులు పరస్పర అవగాహనతో ముందుకు రావాలని, అవసరమైతే సివిల్ కోర్టును ఆశ్రయించాలని సూచించారు. ఇటీవల జరిగిన విచారణలో మూడు ఉమ్మడి కుటుంబాలకు చెందిన కేసులు వచ్చాయని, కుటుంబ సభ్యులంతా కలిసి ఆస్తిని ఒకరి పేరు మీద నమోదు చేయాలని కోరడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, జిల్లాలో ఇలాంటి సామరస్య వాతావరణం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చాగలమర్రి మండలం చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన జేసీ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తమ డాటెడ్ ల్యాండ్ సమస్య పరిష్కారానికి గతంలో ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ, జిల్లా అధికారుల ప్రత్యేక చొరవతో త్వరితగతిన క్రమబద్ధీకరణ పూర్తయిందని తెలిపారు. కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్, ఆర్‌డీఓ, వీఆర్‌ఓలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

# తాలిం-ఏ-హునర్ ఫలితాల విడుదల

250 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల ఎంపిక.

ఫలితాలను విడుదల చేసిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "తాలిం-ఏ-హునర్" టాలెంట్ టెస్ట్ ఫలితాలను సోమవారం నంద్యాలలోని ఎన్టీఆర్ షాదీఖానాలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మరియు ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 6,605 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 250 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, తదుపరి ర్యాంకులు సాధించిన 50 మందిని రిజర్వ్ జాబితాలో ఉంచారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో ఖాళీలు ఏర్పడిన పక్షంలో రిజర్వ్ జాబితాలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సత్కరించారు. ఫలితాల విడుదల అనంతరం మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ, 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, సభ్యులు తీసుకున్న నిర్ణయం గొప్పదని కొనియాడారు. వక్ఫ్ బోర్డుకు ఉన్న ఆస్తులను సమర్థవంతంగా వినియోగించి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల విద్యకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఈ స్థాయిలో విద్యా ప్రోత్సాహక కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించి గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముస్లిం సమాజం అభివృద్ధి చెందాలంటే నాణ్యమైన విద్య అత్యవసరమని, కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో "తాలిం-ఏ-హునర్" పథకాన్ని తీసుకువచ్చామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఇది రాజకీయ కార్యక్రమం కాదని, పేద తల్లిదండ్రుల ఆశయాలకు వేదికగా నిలిచే విద్యా ఉద్యమమని పేర్కొన్నారు. విద్య మాత్రమే శాశ్వత ఆస్తి అని, ఇంటర్ విద్యతో ఈ పథకం ఆగకుండా భవిష్యత్తులో యూపీఎస్సీ వంటి ఉన్నత చదువులకు కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. నంద్యాలలో అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థ స్థాపనకు కృషి చేస్తామని అబ్దుల్ అజీజ్ తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని భావించగా, 56 శాతం దరఖాస్తులు బాలికల నుంచే రావడం ఆనందదాయకమని, అందులో 41 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమని పేర్కొన్నారు. టాలెంట్ టెస్ట్ ఫలితాల్లో కడప, నెల్లూరు, గుంటూరు, నంద్యాల, కర్నూలు జిల్లాలు తొలి ఐదు స్థానాల్లో నిలిచినట్లు వెల్లడించారు.

# ప్రజలకు చేరువవుతున్న ఆయుష్ వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాలతో ప్రతి సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రజలకు సంప్రదాయ వైద్య సేవలను మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నంద్యాల పీజీఆర్ఎస్ (పి జి ఆర్ ఎస్) కేంద్రంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయుష్ వైద్య అధికారి యశోధర తెలిపారు. ఆయుష్ డైరెక్టర్, విజయవాడ వారి సూచనల మేరకు ఆయుర్వేదం, హోమియోపతి, యునాని వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, సైడ్ ఎఫెక్ట్స్ లేని సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా నొప్పులు, ఆయాసం, అజీర్ణం, జ్వరం, మలబద్ధకం, జలుబు, దగ్గు, కిడ్నీలో రాళ్లు వంటి అనేక సాధారణ మరియు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు. అలాగే మహిళలకు సంబంధించిన హార్మోన్ అసమానతలు, పీసీఓఎస్ (పి సి ఓ ఎస్), అధిక రక్తస్రావం, మధుమేహ సంబంధిత సమస్యలు, నరాల బలహీనత, తిమ్మిర్లు, సయాటికా, స్పాండిలైటిస్, కీళ్ల వాతం వంటి వ్యాధులకు కూడా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. పంచకర్మ చికిత్సలను



జీజీహెచ్ (జి జి హెచ్) క్యాంపస్‌లోని ఆయుష్ విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో కూడా ఆయుష్ వైద్య శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ వైద్య సేవలను సుమారు 150 మంది వరకు రోగులు వినియోగించుకుంటున్నారని ఆయుష్ అధికారి తెలిపారు. ప్రజలు ఈ ఉచిత ఆయుష్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా అర్జీలను గడువులోగా పరిష్కరించాలి








**అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**జిల్లాలో రీఓపెన్ శాతాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.**

**పీజీఆర్ఎస్‌కు 309 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఆర్డీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. చివరి సమయంలో అర్జీల పరిష్కారం చేపట్టడం వల్ల నాణ్యత తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల జిల్లాధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్థవంతమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలో అర్జీలను పరిష్కరించిన శాఖల అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 61,530 అర్జీలు స్వీకరించగా, అందులో 4,214 అర్జీలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంకా పరిశీలించని 128 అర్జీలను వెంటనే ఓపెన్ చేసి పరిశీలించాలని ఆదేశించారు. రీఓపెన్ అర్జీల విషయానికొస్తే మొత్తం 5,310 అర్జీలు రీఓపెన్ కాగా, అందులో 5,113 అర్జీలను పరిష్కరించారని, ఇంకా 197 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వాటిని వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో రీఓపెన్ శాతం 9.26 శాతంగా ఉందని, దాన్ని 5 శాతానికి తగ్గించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా అర్జీదారులతో సంబంధిత శాఖ అధికారులు చరవాణి ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించినప్పటికీ, విద్యుత్ శాఖ, పౌర సరఫరాల శాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, సెర్ప్, టిడ్కో, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ తదితర శాఖలు ఇప్పటివరకు నివేదికలు సమర్పించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని నివేదికలు అందజేయాలని ఆదేశించారు. "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ఆళ్లగడ్డలో రెండు విడతలుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో 578 దరఖాస్తులు, రెండవ విడతలో 561 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని నాణ్యతతో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. **రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 153 అర్జీల స్వీకరణ.** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్స్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశం కలుగుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 153 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 5, అడంగల్ సవరణలకు సంబంధించినవి 18, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములకు సంబంధించినవి 39, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 27, రెవెన్యూ కోర్టు విచారణలు మరియు ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 28, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 30, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 6 దరఖాస్తులు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. **పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన సమస్యలు** 1)బనగానపల్లె మండలం తమ్మడపల్లికి చెందిన ఎ. రంగన్న తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. 2)దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన ఎ. జమాలమ్మ తాను సాగు చేసిన జొన్న పంటను మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. 3)బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామానికి చెందిన ఎం. పెద్ద సుబ్బారాయుడు తన అత్తకు చెందిన సర్వే నెం. 488లోని భూమిని ఇతరులు అక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## కుమ్మర కుల హక్కుల రక్షణ చైతన్య శీలి

**-కుమ్మర వృత్తి దారుల జీవితాల్లో**

**వెలుగును ప్రసాదించిన సంఘ సేవకులు**

**-కీర్తి శే మొగిలి చర్ల వీరన్నకి జోహార్లు**

**హైదరాబాద్. మే 25**



రవీంద్రభారతి హైదరాబాద్ లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సమావేశములో ముఖ్య అతిథిగా హాజరైన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో కుమ్మర శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ ఏర్పాటు పట్ల ముచ్చటిస్తున్న రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి షే మొగిలిచర్ల వీరన్న.కుమ్మర వృత్తి దారుల జీవితాల్లోవెలుగుల ప్రదాత మొగిలిచర్ల వీరన్న.ఈ సమావేశంలోనే అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి కుమ్మర శాలివాహన ఫియాన్స్ ఫెడరేషన్ ఏర్పాటు ప్రకటన చేశారు.గ్రామీణ కుమ్మర వృత్తిదారులకు సబ్సిడీ రుణ సదుపాయం కలిగింది. కుమ్మర వృత్తి దారుల జీవితాలలో ఆర్థిక వెలుగుల ప్రదాతగా మొగిలిచర్ల వీరన్న చరిత్రలో నిలిచిపోయారు.నాకోసం కాదు సమాజం కోసం అనే నినాదాన్ని వీరన్న కుమ్మర సామాజిక వర్గ ఆర్థిక శ్రేయస్సుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు.కుమ్మర హక్కుల సాధన సమితి స్థాపించి దాని ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాలను పర్యటించి కుమ్మర హక్కుల రక్షణకు మట్టి కుంటల జీవో ఉచిత కలప మున్సిపాలిటీ మార్కెట్ కాంప్లెక్సుల్లో కుమ్మర మట్టి పాత్రలు నిలువ చేసుకోవడానికి అమ్ముకోవడానికి సదుపాయం కల్పించారు.వీరన్న సేవలు చరిత్రలో చిరస్మరణీయం.వీరన్న కుమ్మర సామాజిక వర్గానికి చేసిన సేవలు కుమ్మర సంఘాల ఉద్యమాల చరిత్రలో చిరస్మరణీయం నేటికీ కుమ్మర సంఘాల నాయకులకు స్ఫూర్తి దాయకం మొగిలిచర్ల వీరన్న సామాజికసేవలకు జోహార్లు. నమిలకొండ ప్రభాకర్ రాష్ట్ర కోశాధికారి తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 కరీంనగర్.

## సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం

**రూ"38,16,958 సీఎం రిలీఫ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే25, పల్లె వెలుగు**

సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుల కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.38,16,958 విలువైన చెక్కులను పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేయడం హర్షణీయమన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామనీ ఆమె తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ళ మండల టీడీపీ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, బాధితకుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## విడదీయలేని బంధం

**పాకిస్తాన్ సంబంధాలపై**


**చైనా అధ్యక్షుడు జింగ్ పింగ్ ప్రశంస**

**చైనా, పాకిస్తా న్ 'ఉక్కు సోదర' దేశాలు. ప్రధాని షెహబాజ్ షరీఫ్**

**బీజింగ్:**

మాది విడదీయలేని బంధమని పాకిస్తాన్ సంబంధాలను చైనా అధ్యక్షుడు జింగ్ పింగ్ ప్రశంసించారు. బీజింగ్ పర్యటనలో ఉన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సమావేశమైన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తో భేటీ అయ్యారు."అన్ని కాలాలకు అనువైన" భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో షరీఫ్‌ను పలకరించిన షీ .. అతను మాకు "పాత స్నేహితుడు" అని చెప్పారు.. దశాబ్దాలుగా రెండు దేశాలు "ఒకరినొకరు అర్థం చేసుకుని, విశ్వసించి, మద్దతు ఇచ్చుకుంటూ" "విడదీయరాని సాంప్రదాయ స్నేహాన్ని" ఏర్పరచుకున్నాయని అన్నారు.

# 2027 నాటికి నంద్యాల జిల్లాను సంపూర్ణ అక్షరాస్య జిల్లాగా తీర్చిదిద్దుతాం





**అక్షరాస్యత ఉద్యమంలో రాష్ట్రంలోనే తొలి ఐదు జిల్లాల్లో నంద్యాల స్థానం.**

**ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో నిరక్షరాస్యత నిర్మూలన సాధ్యం.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాను 2027 నాటికి సంపూర్ణ అక్షరాస్య జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో అక్షరాస్యత కార్యక్రమ అమలుపై అధికారులతో కన్వెర్జెన్సీ సమావేశం నిర్వహించారు. వయోజన విద్య ఉపసంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్డిఏ పీడీ శ్రీధర్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ లాలితాభాయి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అక్షరాస్యత కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తూ ప్రతి నిరక్షరాస్యుడికి చదువు అందించాలనే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా గతంలో 1,01,021 మంది వివరాలను యాప్‌లో నమోదు చేయగా, వారిలో లక్షా 966 మంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి దాదాపు 100 శాతం ఫలితాలు నమోదు కావడం సంతోషకరమన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్షరాస్యత శాతంలో దేశంలోనే వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా ఉండేదని, ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చర్యల వల్ల పరిస్థితి మారుతోందన్నారు. "ఉల్లాస్-1" కార్యక్రమం ద్వారా ఇప్పటికే 26 వేల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దామని, అయితే 2022లో నిర్వహించిన సర్వే ప్రకారం జిల్లాలో ఇంకా 3.25 లక్షల మందికి పైగా నిరక్షరాస్యులు ఉన్నట్లు గుర్తించామని కలెక్టర్ తెలిపారు. వీరందరినీ మూడు సంవత్సరాలలో అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం లక్షకు పైగా మందిని టార్గెట్‌గా తీసుకుని కార్యాచరణ కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 3.20 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండగా, అందులో ఇప్పటికే దాదాపు లక్ష మంది అక్షరాస్యులయ్యారని తెలిపారు. ఇంకా మిగిలిన వారిలో కనీసం 50 శాతం మందిని, అంటే సుమారు 1.12 లక్షల మందిని ప్రస్తుత దశలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఇందుకు సంబంధించిన 2.24 లక్షల మంది వివరాలు ఇప్పటికే యాప్‌లో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం కావడానికి



అధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాప్‌లో టీచర్లు, లెర్నర్ల మ్యాపింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే చదువు తెలిసిన వారిని "లిటరేట్" కేటగిరీలో నమోదు చేసి డేటాను అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రతి 10 మంది లెర్నర్లకు ఒక వాలంటీర్ అవసరమని, అవసరమైన చోట కొత్త వాలంటీర్లను యాప్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మండల స్థాయిలో వివో ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, రిసోర్స్ పర్సన్లు సమన్వయంతో పనిచేసి మిస్సింగ్ డేటాను సరిచూసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కోర్సులో 8 పాఠాలు, 32 ప్రాక్టీస్ వర్క్‌షీట్లు ఉండనున్నాయని, మొత్తం 100 గంటల శిక్షణలో ఆడియో విజువల్స్, క్లాస్‌రూమ్ బోధన, ప్రాక్టీస్ వర్క్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జూలై 21 నుండి తరగతులు ప్రారంభమై 2027 మార్చి వరకు కొనసాగుతాయని చెప్పారు. మే 28 నుండి జూన్ 30 వరకు యాప్‌లో డేటా అప్‌లోడ్ ప్రక్రియ పూర్తి చేయాలని, జూన్ 28లోపు టీచర్లు, లెర్నర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నంద్యాల జిల్లా అక్షరాస్యత కార్యక్రమంలో రాష్ట్రంలోనే తొలి ఐదు జిల్లాల్లో నిలవడం గర్వకారణమని, దీనికి అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు సమిష్టిగా కృషి చేయడం కారణమని కలెక్టర్ అభినందించారు.

# గూడ్స్ రైలు ఢీకొని పెద్ద పులి మృతి



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండల పరిధిలోని నల్లమల అడవి చలమ రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలు ఢీకొని ఆడ పెద్ద పులి మృతి చెందింది. సోమవారం ఘటనా స్థలాన్ని నాగార్జునసాగర్ శ్రీశైలం ఫీల్డ్ డైరెక్టర్ సెల్వం, నంద్యాల ప్రాజెక్ట్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి, నంద్యాల వన్యప్రాణి విభాగం అధికారిణి విషాకుమారి పరిశీలించారు. చలమా రేంజ్ ఆఫీసర్ నాగభూషణం మాట్లాడుతూ..ఆదివారం అర్ధరాత్రి చలమ రైల్వేస్టేషన్ ప్రాంతంలో చలమ రైల్వేస్టేషన్ బొగదకు సుమారు 400 మీటర్ల దూరంలో గూడ్స్ రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. గుంటూరు -గుంతకల్లు రైలు మార్గంలోని రైలు పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొట్టినట్లుగా రైల్వే కోపైలెట్ సమాచారం ఇచ్చారన్నారు. రైలు పట్టాలు 234/2-3 కి.మీ. మైలురాయి సమీపంలో ఉన్న మలుపులో రైలు పట్టాలు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. పెద్దపులి మృతి దేహాన్ని పరిశీలించగా, ఐదు సంవత్సరాల ఆడపులిగా గుర్తించామన్నారు. అటవి శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి శివానంద్, వన సంరక్షణ సమితి సభ్యులు, ఆర్పిఎఫ్ అధికారులు,పెద్దపులికి పోస్టుమార్టం నిర్వహించి దహన సంస్కారాలు చేశామన్నారు. పెద్దపులి మృతి పై విచారణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలమ ఎఫ్ఎస్ఓ జి.





విజయవర్ధన్,పెద్దకములూరు ఎఫ్ఎస్ఓ కే.మద్దిలేటి స్వామి, చలమా బీట్ అధికారిని రమాదేవి, కోటకొండ ఎఫ్బి ఓ, నాగప్ప పాల్గొన్నారు.

# 'స్వచ్ఛత'లో తుంగభద్ర తీరం

**సంకల్ బాగ్‌లో నిర్మాణ వ్యర్థాల తొలగింపు**

**పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్న నగరపాలక సంస్థ**

**ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగంగా ప్రత్యేక చర్యలు**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని కర్నూలు నగరపాలక సంస్థ సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఇప్పటికే కెసి కెనాల్‌లో స్వచ్ఛత పనులు నిర్వహించి, పరిసరాలను అందంగా తీర్చిదిద్దిన నగరపాలక అధికారులు, తాజాగా తుంగభద్ర నది ఒడ్డున పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. రాఘవేంద్ర మఠం వద్ద చేపట్టిన స్వచ్ఛత పనులతో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు కొనసాగుతున్నాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలను మరింత శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.

# పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయాన్ని పునపరిశీలించాలి

**కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 25**

పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని ఖవూా మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు చిన్నప్ప, ఎస్ తిమ్మన్న, కలుగొట్ల రాజా రమేష్, ఆంతోని గుడేకల్ ఆనందు డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, చింతాడ ఆనంద్‌కు ఎస్సీ ధ్రువపత్రం కొనసాగించాలని వారు కోరారు. రాష్ట్రంలో దళిత పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువపత్రాలను రద్దు చేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమైన చర్య. మతం మారినా కులం మారదనే సామాజిక వాస్తవాన్ని విస్మరించి, దళిత క్రైస్తవుల హక్కులను హరించేందుకు జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండించారు. శతాబ్దాలుగా అణచివేత, అంటరానితనం, సామాజిక వివక్షను అనుభవించిన దళితులు ఏ మతాన్ని స్వీకరించినా వారి సామాజిక పరిస్థితి మారదు. కులవివక్ష, అవమానాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలు, సామాజిక బహిష్కరణలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దళిత పాస్టర్లను లక్ష్యంగా చేసుకుని వారి ఎస్సీ ధ్రువపత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయం, అమానుషం. దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించాల్సింది పోయి, వారిపై కోర్టు వ్యాజ్యాల పేరుతో వేధింపులు చేయడం వెనుక హిందూత్వ మతోన్మాద శక్తుల కుట్ర దాగి ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సామాజిక విభేదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం దురదృష్టకరం. సమాజంలో విద్వేషాలు పెంచే ఇటువంటి చర్యలకు పాల్పడితే కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు తాసిల్దార్ శ్రీనివాసులు కి పలు సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఆనందు అరుణ్, గంగన్న, అబ్రహం, జైపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ చేరుకున్న నారా లోకేష్ -ఎంపీల ఘనస్వాగతం

ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్

విమానాశ్రయంలో స్వాగతం పలికిన టీడీపీ ఎంపీలు

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పుస్తకావిష్కరణకు హాజరు



మే 25 ( పల్లె వెలుగు ) :

ప్రధాని మోదీపై అనుభవాలతో రాసిన పుస్తకం రేపు ఉదయం 11 గంటలకు జరగనున్న కార్యక్రమం. ఏపీ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. సోమవారం నాడు ఢిల్లీకి చేరుకున్న ఆయనకు తెలుగుదేశం పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు లోకేష్ ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం (మే 26) ఉదయం 11 గంటలకు ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న అనుభవాలను వివరిస్తూ శివరాజ్ సింగ్ చౌహాన్ "అప్నాపన్: మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ" అనే పుస్తకాన్ని రచించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పలువురు జాతీయ స్థాయి నేతలతో పాటు లోకేష్‌కు కూడా ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఢిల్లీ పర్యటన ఖరారైంది.

# ప్రకాశం జిల్లా జనసేన కార్యవర్గం మొత్తం రద్దు-పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం

ప్రకాశం జిల్లా జనసేన కమిటీని రద్దు చేసిన పవన్

వర్గ విభేదాలు, క్రమశిక్షణారాహిత్యమే కారణమని వెల్లడి

25 మంది సభ్యుల మధ్య 54 గొడవలు ఉన్నాయని వ్యాఖ్య

ఇకపై పార్టీలో కఠినంగా వ్యవహరిస్తానని స్పష్టం




మే 25 ( పల్లె వెలుగు ) :

జనసేన పార్టీలో తన పుష్కర కాలం నాటి సహనానికి స్వస్తి పలుకుతున్నానని, ఇకపై పార్టీలో క్రమశిక్షణ తప్పితే ఉపేక్షించేది లేదని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పార్టీని ఒక సైనిక పటాలంలా ముందుకు నడిపించేందుకు కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేశారు. రాజమండ్రిలో జరిగిన పార్లమెంటరీ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీలో ప్రక్షాళనకు శ్రీకారం చుడుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. దీనికి తొలి అడుగుగా, అంతర్గత కలహాలతో సతమతమవుతున్న ప్రకాశం జిల్లా జనసేన కార్యవర్గాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రకాశం జిల్లా కమిటీలో తీవ్రమైన వర్గ విభేదాలు ఉన్నాయని, కేవలం 25 మంది సభ్యుల మధ్య ఏకంగా 54 గొడవలు ఉన్నాయని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్గత కలహాలతో ఒకరినొకరు పనిచేయనివ్వకుండా పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. పార్టీలో ఇలాంటి క్రమశిక్షణారాహిత్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు పార్టీలో అందరికీ స్వేచ్ఛ ఇచ్చానని, కానీ ఇకపై తాను అనుకున్న పద్ధతిలోనే పార్టీని ముందుకు నడిపిస్తానని తేల్చిచెప్పారు. "ఒకే మార్గంలో నడవండి, "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. లేదంటే పక్కకు తప్పుకోండి (ఫాల్ ఇన్ లైన్ ఆర్ ఫాల్ అవుట్ ఆఫ్ లైన్)" అంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ నిర్ణయం ద్వారా పార్టీలో ఏ స్థాయి నేతలైనా క్రమశిక్షణ తప్పితే కఠిన చర్యలు తప్పవనే బలమైన సందేశాన్ని పవన్ పంపించారు. త్వరలోనే ప్రకాశం జిల్లాకు కొత్త కార్యవర్గాన్ని నియమించనున్నట్లు సమాచారం.

# మీ బాధ, ఆక్రోశం నేను అర్థం చేసుకోగలను జగన్ రెడ్డి -లోకేష్ కౌంటర్

మెగా డీఎస్సీపై జగన్ వ్యాఖ్యలు

జగన్ ను టార్గెట్ చేసిన మంత్రి లోకేష్

16 వేల మంది టీచర్లను జగన్ అవమానిస్తున్నారని విమర్శ

ఎంపికైన అభ్యర్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

మే 25 ( పల్లె వెలుగు ) :



త్వరలోనే మరో డీఎస్సీ ఇస్తామని వెల్లడి. ఉద్యోగాలను అడ్డుకుంటూ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆరోపణ. మెగా డీఎస్సీపై వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం జగన్ పై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లను జగన్ అవమానిస్తున్నారని, వారికి లెంపలు వేసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. "మీ బాధ, ఆక్రోశం నేను అర్థం చేసుకోగలను జగన్ రెడ్డి గారు! మీ ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చెయ్యలేదు, జాబ్ క్యాలెండర్ ఊసేలేదు. మేం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. త్వరలోనే మరో డీఎస్సీ కూడా ఇవ్వబోతున్నాం. మరింత బిగ్గరగా ఏడవడానికి సిద్ధంగా ఉండండి జగన్ మీరు టెన్త్ పేపర్లు ఎత్తుకెళ్లిన దొంగ అని, అందరూ అలాగే ఉంటారనుకోవడం చాలా పెద్ద నేరం. అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీలో, నిద్రాహారాలు మాని, చదివి ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన 16 వేల మందిని మీరు అనుమానిస్తున్నారు, అవమానిస్తున్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన టీచర్లు అందరికీ జగన్ గారు లెంపలు వేసుకుని క్షమాపణలు చెప్పాలి. మెగా డీఎస్సీ ఆపాలని 200 కేసులు, గూగుల్, టీసీఎస్ రాకుండా కోర్టులో కేసులు వేయించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా, యువతకు ఉద్యోగాలు లేకుండా వారి భవిష్యత్తు నాశనం చేయాలని చూస్తున్న జగన్ గారూ మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరు" అంటూ లోకేష్ ఘాటుగా స్పందించారు.

# ప్రజా సేవలకు పాత రూల్స్ అడ్డంకి -మార్పులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ప్రజలకు సేవలు సులభతరం చేసేందుకు బిజినెస్ రూల్స్ మార్చాలని ఆదేశం


రొటీన్ పద్ధతులు వీడి, వినూత్నంగా ఆలోచించాలని అధికారులకు సూచన

రెవెన్యూ, కుల ధ్రువపత్రాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్పష్టీకరణ

అధికారుల పనితీరును అంచనా వేసి చర్యలు తీసుకోవాలని ఆదేశం

సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్ఠ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన

మే 25 ( పల్లె వెలుగు ) :



ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభంగా, వేగంగా అందేలా చూడాలని, ఇందుకు అవసరమైతే 'బిజినెస్ రూల్స్' సవరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పుడు, పాత నిబంధనల పేరుతో అనవసర జాప్యం చేయడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ), వివిధ శాఖల కార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్షలో ఆయన ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా అవసరమైన మార్పులు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "రొటీన్ పద్ధతుల్లో పనిచేసే విధానానికి కాలం చెల్లింది. అధికారులు, ఉద్యోగులు వినూత్నంగా ఆలోచించి, ప్రజలకు సేవలను ఎలా సులభతరం చేయాలో చూడాలి. కేవలం పనిచేయడమే కాదు, క్షేత్రస్థాయిలో సరైన ఫలితాలు చూపించడం కూడా అంతే ముఖ్యం" అని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, సేవలపై క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నామని, దాని ఆధారంగానే అధికారుల పనితీరును అంచనా వేయాలని చెప్పారు. "బాగా పనిచేసే అధికారులను అభినందిద్దాం, పనితీరు సరిగా లేని వారికి ఓరియెంటేషన్ తరగతులు నిర్వహిద్దాం" అని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ప్రణాళికా శాఖ నుంచి నియమించిన నోడల్ అధికారుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. అన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైనవినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. అన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైనవాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. వినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. అన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైనవినియోగించుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పటికే కొంత సమయం గడిచింది. ఇంకా పరిష్కారం కాని సమస్యలపై దృష్టి పెట్టండి" అని ఆదేశించారు. ముఖ్యంగా కుటుంబ తగాదాల కారణంగా ఉత్పన్నమయ్యే రెవెన్యూ వివాదాల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. సంబంధిత వ్యక్తులతో మాట్లాడి, గొడవల వల్ల కలిగే నష్టాలను వివరించి, వారిని ఒప్పించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వాటిని ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు తమ పూర్తి సమాచారాన్ని ఆర్టీజీఎస్‌కు అందించాలని, సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక అధికారిని నియమించాలని సీఎం సూచించారు. అన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైనఅన్ని స్థాయిల్లోని ఆసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు.

# జెన్-జీ కలల సాకారం -సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

**ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చేందుకు మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు -రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన - రూ.200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్, రూ.300 కోట్లతో సీఎం ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్**

**రాష్ట్రం నుంచి 100 యూనికార్న్ కంపెనీల ఏర్పాటు లక్ష్యమన్న సీఎం చంద్రబాబు - సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ విధానంతో పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్న ప్రభుత్వం**

**మే 25 ( పల్లె వెలుగు ) :**



రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తులను అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజ సంస్థలతో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఎంఈడీసీ) ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తయారైన ఉత్పత్తులకు ప్రపంచ విపణిలో మార్కెటింగ్, బ్రాండింగ్ కల్పించి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన "ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026"లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే మా ప్రభుత్వ నినాదం. 'విలేజ్ టు గ్లోబల్ మార్కెట్' అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెటా, అమెజాన్ వంటి సంస్థలతో కుదిరిన ఒప్పందాలు ఈ లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాం" అని తెలిపారు. జెన్-జీ, జెన్-ఆల్ఫా తరం యువత కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని ఆయన ఉద్ఘాటించారు. కొత్త కార్యక్రమాలు, పార్కులకు శ్రీకారం. ఈ సమ్మిట్‌లో భాగంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చే పలు కీలక కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో "ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్"ను, రూ.300 కోట్లతో "ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్ ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్"ను ప్రారంభించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. "ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే 100 పార్కుల పనులు మొదలయ్యాయి. ఇవాళ మరో 38 పార్కులకు శంకుస్థాపన చేశాం. జూలై నాటికి మిగిలిన వాటిని కూడా పూర్తి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చంద్రబాబు అన్నారు. 'సైనింగ్-గ్రౌండింగ్-ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని, ఒప్పందాలు చేసుకోవడమే కాదు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి, పరిశ్రమలను ప్రారంభించే వరకు నిరంతరాయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంఎస్ఎంఈలకు అండగా ప్రభుత్వం. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం" అని ప్రకటించారు. 100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. విశాఖ, అమరావతి, తిరుపతిలను ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం," అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం" అని ప్రకటించారు. 100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. విశాఖ, అమరావతి, తిరుపతిలను ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం," అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం" అని ప్రకటించారు. 100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం. పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గొడ్డలి పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారు: అచ్చెన్నాయుడు

**కమీషన్ల కోసం జగన్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధించిందన్న అచ్చెన్నాయుడు -నాకెంత.. నీకెంత అంటూ దోచుకున్నారని విమర్శ**

**కూటమి ప్రభుత్వంలో రూ. 23 లక్షల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి**

**మే 25 ( పల్లె వెలుగు ) :**



గత జగన్ ప్రభుత్వం కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించి, రాష్ట్ర అభివృద్ధిని పాతాళానికి తొక్కేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం చీపుర్లపాడులో రూ.10.51 కోట్లతో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అధికారంలో ఉండగా 'నాకెంత.. నీకెంత' అంటూ దోచుకున్న ఆ 'గొడ్డలి పార్టీ'కి గత ఎన్నికల్లో ప్రజలే సరైన బుద్ధి చెప్పారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీ శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను ఆక్రమించుకోవాలని చూస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి రూ.15 వేల కోట్లు మంజూరు చేయించి ఉక్కు పరిశ్రమను కాపాడారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించామని, యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో వలసలను అరికట్టేందుకు పరిశ్రమల స్థాపన అవసరమన్న ఆయన... నియోజకవర్గ తాగునీటి సమస్యకు రూ.620 కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లా ప్రజల 60 ఏళ్ల కల అయిన 'నేరడి బ్యారేజీ'ని 2029 నాటికి వంద శాతం పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ పని: ధూళిపాళ్ల

**11 సీట్లకు పడిపోయినా వైసీపీ నేతల్లో మార్పు రాలేదన్న ధూళిపాళ్ల**

**సంగం డెయిరీ కోసం 15 ఏళ్లుగా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని వెల్లడి**

**అంబటి తన స్వార్థం కోసం మహిళలను రోడ్లపైకి తెస్తున్నారని మండిపాటు**

**మే 25 ( పల్లె వెలుగు ) :**



వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలపై పొన్నూరు టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పనిగా పెట్టుకుందని, వారి ప్రజావ్యతిరేక చర్యల వల్లే ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేశారని దుయ్యబట్టారు. అంతటి ఘోర పరాజయం తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని, మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో జడ్జిలు, వారి కుటుంబాలపై సైతం దుష్ప్రచారం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని మండిపడ్డారు. రైతుల పేరుతో వైసీపీ నేతలు తనపై, సంగం డెయిరీపై చేస్తున్న ఆరోపణలను ధూళిపాళ్ల తీవ్రంగా ఖండించారు. తాము ప్రభుత్వాలపై ఆధారపడి వ్యాపారం చేయడం లేదని, గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనుగోలుపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమని... అన్నదాతలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, అంబటి రాంబాబు తన స్వార్థం కోసం మహిళలను రోడ్లపైకి తెచ్చి కేసుల్లో ఇరికిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీ అలర్ట్ -రోళ్లు పగిలే 'రోహిణి కార్తె' ప్రారంభం

**జూన్ 7 వరకు కొనసాగనున్న రోహిణి కార్తె మే 25 ( పల్లె వెలుగు ) :**



మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యధికంగా ఉండనున్న ఎండ ప్రభావం. అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిది. తెలుగు పంచాంగం ప్రకారం నేటి (మే 25) నుంచి అత్యంత శక్తిమంతమైన 'రోహిణి కార్తె' ప్రారంభమైంది. జూన్ 7 వరకు కొనసాగే ఈ కాలంలో ఎండల తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్య, వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. తీవ్రమైన ఎండల వల్ల ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగి, వడగాలులు, ఉక్కపోత తీవ్రరూపం దాలుస్తాయి. ఈ కాలంలో శరీరంలోని నీటి శాతం వేగంగా తగ్గిపోయి డీహైడ్రేషన్, వడదెబ్బ, తీవ్ర అలసట వంటి ముప్పులు పొంచి ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ ప్రభావం అత్యధికంగా ఉంటుంది. కాబట్టి ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడం మంచిది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. దాహం వేయకపోయినా తరచుగా మంచి నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి పానీయాలు తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. అలాగే పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువ ఉన్న పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.

# విశాఖ కార్పొరేట్ కాలేజీలో విషాదం -ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కాపులుప్పాడ హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణం**

**మృతురాలు విజయనగరం జిల్లాకు చెందిన నడుమూరు జ్యోత్స్నగా గుర్తింపు**

**తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**మే 25 ( పల్లె వెలుగు ) :**

విశాఖ నగరంలోని ఓ కార్పొరేట్ కళాశాల హాస్టల్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. గ్రేటర్ విశాఖ పరిధిలోని 4వ వార్డు కాపులుప్పాడలో ఉన్న ఓ కార్పొరేట్ కళాశాల హాస్టల్‌లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నడుమూరు జ్యోత్స్న (17) కాపులుప్పాడలోని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతోంది. ఇటీవల విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో 450కి పైగా మార్కులు సాధించి, బెటర్‌మెంట్ పరీక్షలకు సిద్ధమవుతోంది. శనివారం రాత్రి తోటి విద్యార్థినులతో సరదాగా గడిపిన జ్యోత్స్న, ఆ తర్వాత గదిలో బెడ్‌షీట్‌తో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న భీమిలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. విద్యార్థిని తండ్రి జగన్మోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తులో అన్ని కోణాలను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# చిప్ నుంచి షిప్ వరకు ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం: సీఎం చంద్రబాబు

**టెక్నాలజీతో ఏపీని వేగంగా ముందుకు తీసుకెళతామన్న సీఎం చంద్రబాబు**

**అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన**

**ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం**

**23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వెల్లడి**

**చిప్ నుంచి షిప్ వరకు తయారీపై దృష్టి సారించామని స్పష్టం**




**మే 25 ( పల్లె వెలుగు ) :**

టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని, యువతకు అపార అవకాశాలు సృష్టిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సోమవారం విజయవాడలో జరిగిన 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీపై ఆధారపడి ఉందని, దీన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మారుస్తామని, క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తిని కూడా ఇక్కడే చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. యువత, విద్యాసంస్థలు ఈ నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నాన్ని ప్రపంచానికే డేటా సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. స్టీల్, అల్యూమినియం, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. పుట్టపర్తి నుంచి బెంగళూరు వరకు డిఫెన్స్ కారిడార్‌గా, రాయలసీమను రూ.40 వేల కోట్ల పెట్టుబడితో ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఐదో తరం ఫైటర్ జెట్ యుద్ధ విమానాల టెస్టింగ్ ఫెసిలిటీని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సూర్యలంక, గండికోట వంటి పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' పిలుపునకు అనుగుణంగా రాష్ట్రంలో మాన్యుఫ్యాక్చరింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, పరిశ్రమలు వాస్తవ రూపంలో కార్యకలాపాలు ప్రారంభించేలా చూస్తున్నామని, 'సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. గత 23 నెలల్లో నెలకు రూ.లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకొచ్చామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రం నుంచి 100 యునికార్న్ సంస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ప్రారంభించిన సీఎం. అంతకుముందు, విజయవాడలో 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల స్థలంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇలాంటి మరో ఐదు కన్వెన్షన్ సెంటర్లను నిర్మిస్తామని ఈ వేదికగా సీఎం హామీ ఇచ్చారు.

# ఒక్క రక్తపు చుక్కతో క్యాన్సర్ నిర్ధారణ

**న్యూఢిల్లీ, మే 25 : ( పల్లె వెలుగు )**



సరికొత్త పరికరాన్ని అభివృద్ధి చేసిన చైనా పరిశోధకులు క్యాన్సర్ నిర్ధారణలో వైద్యులు ప్రస్తుతం ఉపయోగిస్తున్న వైద్య పరికరాల పరిమాణం చాలా పెద్దది. చైనా సైంటిస్టులు.. దీనిని చేతిలో పట్టే ఒక పరికరంగా కుదించగలిగారు. 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' అనే పరికరాన్ని చైనాలోని (హాంగ్‌జౌ) 'వెస్ట్‌లేక్ వర్సిటీ' సైంటిస్టులు తయారుచేశారు. 10 వేల రెట్లు ఎక్కువ కచ్చితత్వం. క్యాన్సర్ నిర్ధారణలో వైద్యులు ప్రస్తుతం ఉపయోగిస్తున్న వైద్య పరికరాల పరిమాణం చాలా పెద్దది. చైనా సైంటిస్టులు.. దీనిని చేతిలో పట్టే ఒక పరికరంగా కుదించగలిగారు. 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' అనే పరికరాన్ని చైనాలోని (హాంగ్‌జౌ) 'వెస్ట్‌లేక్ వర్సిటీ' సైంటిస్టులు తయారుచేశారు. దీనిపై 'నేచర్ ఫొటోనిక్స్' జర్నల్ కథనం ప్రకారం, ఒకే ఒక్క రక్తపు చుక్కను తీసుకొని.. 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' పరికరం అత్యంత కచ్చితమైన ఫలితాన్ని ఇస్తుంది. సంప్రదాయ పద్ధతుల్లో ఉండే కచ్చితత్వంతో పోల్చితే.. దీంట్లో 10,000 రెట్లు ఎక్కువ కచ్చితత్వంతో క్యాన్సర్‌ను గుర్తించొచ్చు. మన శరీరంలో క్యాన్సర్ ఉందా? లేదా? అన్నది చెప్పేది రక్తమే. దీంట్లో వచ్చిన మార్పులను గుర్తించడానికి కాంతి కిరణాలను ఉపయోగిస్తారు. దీనిని విశ్లేషించడానికి చైనా శాస్త్రవేత్తలు ప్రత్యేకమైన 'త్రీడీ చిప్'ను ఉపయోగించారు. రక్తంలోని సూక్ష్మమైన మార్పును గుర్తించటంలో 'నానోఫొటోనిక్ బయోసెన్సింగ్' పరికరానికి ఈ త్రీడీ చిప్ దోహదపడుతుంది.


# ముప్పై వేల అడుగుల ఎత్తులో విమానం పైలట్‌కు గుండెపోటు

**మే 25 ( పల్లె వెలుగు ) :**



విమానం గాల్లో 30,000 అడుగుల ఎత్తులో ఉండగా పైలట్ కు గుండెపోటు వచ్చిన ఘటన స్పెయిన్‌లో చోటుచేసుకుంది. విమానం టెనెరెట్ నుంచి బర్మింగ్‌హామ్‌కు వెళుతున్న జెట్2 విమానంలో పైలట్‌కు గుండెపోటు వచ్చింది. దాంతో విమానాన్ని పోర్చుగల్‌లోని ఫ్రాన్సిస్కో సా కార్నీరో ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వెంటనే పైలట్‌కు వైద్యసాయం అందించారు. విమానం గాల్లో 30,000 అడుగుల ఎత్తులో ఉండగా పైలట్ కు గుండెపోటు వచ్చిన ఘటన స్పెయిన్‌లో చోటుచేసుకుంది. విమానం టెనెరెట్ నుంచి బర్మింగ్‌హామ్‌కు వెళుతున్న జెట్2 విమానంలో పైలట్‌కు గుండెపోటు వచ్చింది. దాంతో విమానాన్ని పోర్చుగల్‌లోని ఫ్రాన్సిస్కో సా కార్నీరో ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వెంటనే పైలట్‌కు వైద్యసాయం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. జెట్2 విమానం శుక్రవారం తెల్లవారుజామున స్పెయిన్‌లోని టెనెరెట్ నుంచి బర్మింగ్‌హామ్‌కు బయల్దేరింది. విమానం 30,000 అడుగుల ఎత్తులో ఉండగా.. పైలట్‌కు గుండెపోటు వచ్చింది. దాంతో కో పైలట్.. వెంటనే దగ్గరలో ఉన్న ఫ్రాన్సిస్కో సా కార్నీరో ఎయిర్‌పోర్టు అధికారులను అప్రమత్తం చేశారు. విమానం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునే సమయానికి అధికారులు అత్యవసర వైద్య ఏర్పాట్లు చేసి పైలట్‌కు వెంటనే వైద్యసాయం అందించారు. ఘటన సమయంలో విమానంలో 220మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఘటన నేపథ్యంలో గంటకు పైగా విమానంలోనే వేచి ఉండాల్సి వచ్చిందని ప్రయాణికులు తెలిపారు. ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేవరకు దాదాపు 13 గంటల పాటు టెర్మినల్‌లోనే ఉన్నామని చెప్పారు. చేరుకునే సమయానికి అధికారులు అత్యవసర వైద్య ఏర్పాట్లు చేసి పైలట్‌కు వెంటనే వైద్యసాయం అందించారు. ఘటన సమయంలో విమానంలో 220మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఘటన నేపథ్యంలో గంటకు పైగా విమానంలోనే వేచి ఉండాల్సి వచ్చిందని ప్రయాణికులు తెలిపారు. ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ చేరుకునే సమయానికి అధికారులు అత్యవసర వైద్య ఏర్పాట్లు చేసి పైలట్‌కు వెంటనే వైద్యసాయం అందించారు. ఘటన సమయంలో విమానంలో 220మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఈ ఘటన నేపథ్యంలో గంటకు పైగా విమానంలోనే వేచి ఉండాల్సి వచ్చిందని ప్రయాణికులు తెలిపారు. ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ అయినా అధికారులు తమకు ఎటువంటి వసతి ఏర్పాట్లు చేయలేదని వాపోయారు. శనివారం మరో విమానం ఏర్పాటు చేయడంతో బర్మింగ్‌హామ్‌కు చేరుకున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి జెట్2 క్షమాపణలు చెప్పింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత విషయంలో తమ ఎయిర్‌లైన్స్ ఎప్పుడూ రాజీ పడబోదని వెల్లడించింది.

# పాక్ ప్రధాని షరీఫ్‌కు అవమానం



**మే 25 ( పల్లె వెలుగు ) :**

పాక్ సైన్యాధ్యక్షుడి పేరు ప్రస్తావించి ప్రధానిని మరిచిన ట్రంప్ వాష్టింగ్టన్ స్టార్టోబా : పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు అవమానం జరిగింది. ఈసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షరీఫ్‌ను అవమానించారు. ట్రంప్ ఏర్పాటు చేస్తున్న అబ్రహం అకార్డ్స్‌లో చేరాల్సిందిగా ట్రంప్ పాకిస్తాన్‌ను కోరాడు. తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఈ విజ్ఞప్తి చేశాడు. పాక్ ప్రధాని షరీఫ్‌కు అవమానం.. పాక్ సైన్యాధ్యక్షుడి పేరు ప్రస్తావించి ప్రధానిని మరిచిన ట్రంప్. వాష్టింగ్టన్ స్టార్టోబా : పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు అవమానం జరిగింది. ఈసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షరీఫ్‌ను అవమానించారు. ట్రంప్ ఏర్పాటు చేస్తున్న అబ్రహం అకార్డ్స్‌లో చేరాల్సిందిగా ట్రంప్ పాకిస్తాన్‌ను కోరాడు. తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఈ విజ్ఞప్తి చేశాడు. అయితే, ఇందులో పాకిస్తాన్‌ను నడిపించే ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేరు ప్రస్తావించలేదు. పాక్ సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్ పేరును ట్రంప్ ప్రస్తావించాడు. ట్రంప్ ఇలా పాక్ ప్రధాని పేరునే ప్రస్తావించకపోవడం అంటే ఆయనను ఘోరంగా అవమానించినట్లే అనే చర్చ జరుగుతోంది. ఎందుకంటే అంతర్జాతీయంగా దేశాధినేతల్ని ప్రస్తావించేటప్పుడు ఎవరైనా ప్రోటోకాల్ ఫాలో అవుతారు. అక్కడి రాజ్యాంగం ప్రకారం దేశంలో ఎక్కువ అధికారాలు ఉన్న వారిని ముందుగా ప్రస్తావిస్తారు. పాక్‌లో ప్రధానికే అత్యధిక అధికారాలు ఉంటాయి. సైన్యాధ్యక్షుడికి పాలనపై అంతగా పట్టు ఉండదు. ఆయన సైన్యం వరకే పరిమితం. కాకపోతే, పాక్‌లో అప్పుడప్పుడూ సైనిక పాలన నడుస్తుంటుంది కాబట్టి.. అక్కడ సైన్యాధ్యక్షుడికి విలువ ఎక్కువ. అంతమాత్రాన ఆయన ప్రధానికంటే తక్కువ కాదు. అలాంటిది ప్రధాని పేరు ప్రస్తావించకుండా, సైన్యాధిపతి పేరును ప్రస్తావించడం అంటే ట్రంప్ కావాలనే షెహబాజ్ షరీఫ్‌ను అవమానించినట్లు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఇక్కడ ట్రంప్ పోస్ట్ ప్రకారం.. అబ్రహం అకార్డ్స్‌లో చేరేందుకు వివిధ ముస్లిం దేశాధినేతలతో మాట్లాడినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏ దేశంలో ఎవరితో మాట్లాడారో ట్రంప్ ప్రస్తావించారు. అలా పాకిస్తాన్‌లో అసిమ్ మునీర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. అయినప్పటికీ ఈ అంశంపై పాక్ ప్రధానిని పక్కనబెట్టి సైన్యాధ్యక్షుడితో ట్రంప్ చర్చించడం మరో వివాదానికి దారి తీసింది. ఇజ్రాయెల్‌ను, ఇతర ముస్లిం దేశాలను కలిపి ట్రంప్.. అబ్రహం అకార్డ్స్ ఏర్పాటు చేశారు. దీనిపై 2020లో ఒక ఒప్పందం కుదిరింది. దీన్ని బలోపేతం చేసేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇతర ముస్లిం దేశాలు ఈ సమూహంలో చేరాలని ట్రంప్ కోరుతున్నారు. అయితే, ఏ ముస్లిం దేశం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఒప్పందంపై తొందరపడం -ట్రంప్

**మే 25 ( పల్లె వెలుగు ) :**



అది కుదిరే వరకూ ఇరాన్ నౌకల దిగ్బంధం కొనసాగుతుందని స్పష్టీకరణ. వాషింగ్టన్ ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకునే విషయంలో తొందర పడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. కీలక అంశాలపై అభిప్రాయ బేధాలు కొనసాగుతున్నాయని ఆయన సంకేతం ఇచ్చారు. ఇరాన్‌తో జరుపుతున్న చర్చలను గట్టిగా సమర్థిం చుకుంటూ 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా హయాంలో టెహ్రాన్‌తో కుదిరిన అణు ఒప్పందానికి, ప్రస్తుతం చర్చలలో ఉన్న ఒప్పందానికి మౌలికంగా తేడా ఉన్నదని తెలిపారు. ఈ మేరకు ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో సుదీర్ఘ ప్రకటనను పోస్ట్ చేశారు. గతంలో అమెరికా అనేక దారుణమైన ఒప్పందాలు కుదుర్చు కున్నదని, ఒబామా పాలనలో కుదిరింది వాటిలో ఒకటని విమర్శించారు. ఆ ఒప్పందం ద్వారా అణ్వాయుధాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇరాన్‌కు దారి దొరికిందని అన్నారు. లాంఛనప్రాయమైన ఒప్పందం కుదిరే వరకూ, దానిని ధృవీకరించే వరకూ, దానిపై సంతకం చేసే వరకూ హార్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకల దిగ్బంధనం కొనసాగు తుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చు కోవడానికి ఇరు పక్షాలు కొంత సమయం తీసుకోవాలని తెలిపారు. వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు వీలుగా ఇరాన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ శనివారమే ఓ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా ట్రంప్ తాజా వ్యాఖ్యలపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. ఒప్పందంలో కొన్ని భాగాలకు అమెరికా అభ్యంతరాలు చెబుతోందని ఇరాన్ అధికార వార్తా సంస్థ తస్నీమ్ తెలిపింది. విదేశాలలో స్తంభింపజేసిన నిధులను విడుదల చేయాలన్న ఇరాన్ డిమాండుకు అమెరికా ససేమిరా అంటోందని పేర్కొంది.నిర్ణయాలు తీసుకోవడంలో ఇరాన్ జాప్యం చేస్తుండడంతో ఆదివారం ఒప్పందంపై సంతకాలు జరగలేదని ట్రంప్ ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. ఇరాన్ నౌకల దిగ్బంధనాన్ని అమెరికా తొలగిస్తుందని, దానికి బదులుగా హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు టెహ్రాన్ అంగీకరించిందని ఆయన తెలిపారు. శుద్ధి చేసిన యురేనియం నిల్వల అప్పగింతకు కూడా ఇరాన్ అంగీకారం తెలిపిందని అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com